తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, జనవరి 07, 2026 | సంపుటి-2 సంచిక-20 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

# కదిలిన యంత్రాంగం

### సిరి కథనానికి స్పందించిన అధికారులు




రెండ్ల గూడలో ఎర్ర మట్టి దందా అనే శీర్షిక సరి దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి గిర్దావర్ హరిబాబు స్పందించారు. ఈ మేరకు సంఘటన స్థలాన్ని మంగళవారం సందర్శించారు. హత్నూర మండల ఎల్లమ్మగూడ గ్రామ పంచాయతీ సర్వే నంబర్ 438 రెండ్ల గూడ గ్రామ సమీపంలో భూమిని తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో మట్టి తవ్వకాలు జరగలేదు అని పొలాలను చదును చేస్తున్నందుకు డోజర్ ట్రాక్టర్ గమనించబడింది. డోజర్ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని జరిమానా విధించారని. పట్టాదార్ సర్దార్ మియా డోజర్ ట్రాక్టర్ ద్వారా పొలాలను చదును చేస్తున్నట్లు తెలియజేశారు. అయితే, ఎటువంటి అక్రమ మైనింగ్‌లో పాల్గొనవద్దని ఆదేశించారు. అని అదనపు తహసీల్దార్ దావూద్ వివరించారు.

హత్నూర, (సిరి న్యూస్)




## తొలి మున్సిపాలిటీ

# ఎన్నికలు ప్రతిష్టాత్మకమే!

- గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు
- అభివృద్ధి సంక్షేమ పథకాలే ఏజెండాగా కాంగ్రెస్ ప్రణాళికలు: కాంగ్రెస్
- గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతాం : బీఆర్ఎస్

5

తొలిసారిగా గుమ్మడిదల మున్సిపాలిటీ ఏర్పడడంతో ఎన్నికలకు సిద్ధమవుతుంది. గతంలో గుమ్మడిదల, బొంతపల్లి, వీరన్న గూడెం, దోమడుగు, అన్నారం గ్రామపంచాయతీ పాలనలో ఉన్న ఐదు గ్రామాలు ప్రస్తుతం గుమ్మడిదల మున్సిపాలిటీగా ఏర్పడిన విషయం విధితమే. మున్సిపాలిటీగా ఏర్పాటు జరిగి సంవత్సర కాలం వస్తున్న సందర్భంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ కు సిద్ధమవుతున్న సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి తొలి ఎన్నికలు కావడంతో అన్ని రాజకీయ పార్టీలు గెలుపు సాధించేందుకు ప్రతిష్టాత్మకంగా సిద్ధమవుతున్నారు. మున్సిపాలిటీలో విభజన ప్రక్రియ పూర్తి కావడంతో పాటు 22 మున్సిపాలిటీ వార్డులను ఏర్పాటు చేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో మున్సిపల్ ఎన్నికలపై నాయకులలో పార్టీ శ్రేణులు స్థానికులలో రాజకీయ చర్చలు ప్రారంభమయ్యాయి.

(సిరి న్యూస్, గుమ్మడిదల)



4

## చెక్ పవర్ లేక ఆగిన సఫాయిల జీతాలు

రెండు నెలలుగా అందని వేతనాలు




2

## రోజు ఖాళీగా దర్శనం ఇస్తున్న ఏపీఎం కుర్చీ

ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్

## పద్మదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పద్మక్కకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ
- అంబరాన్నంటిన సంబరాలు



3

## మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజా నిషేధం

- విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు
- సురక్షితమైన మైదానాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలి
- ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

3



## తహసీల్ కార్యాలయంలో సీతయ్య

- నేనే రాజు నేనే మంత్రిగా వ్యవహారం
- ధర్బార్‌ను తలపిస్తున్న కార్యాలయం
- కిందిస్థాయి ఉద్యోగులకు వేధింపులు

4



## కొల్చారం మండలం కాంగ్రెస్ నూతన అధ్యక్షులు ఎవరు?

- నూతన సారథి వస్తేనే కాంగ్రెస్‌కి స్థానిక
- ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు
- అనుభవంతో పాటు ఆర్థిక స్తోమతకూడా ఉండాలి
- మండలంపై మంచిపట్టు కలిగి ఉన్నయువ నేతకు అవకాశం కల్పించాలి
- ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ 11 కాంగ్రెస్ 5 బీజేపీ 2
- మిగతా నాలుగు స్థానాలు ఏకగ్రీవం మండల ఫలితాలపై జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ అగ్రహం

2

# రోజు ఖాళీగా దర్శనం ఇస్తున్న ఏపీఎం కుర్చీ

**వెల్దుర్తి, జనవరి 6 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల కేంద్రంలోని స్త్రీ శక్తి మండల మహిళ సమైక్య కార్యాలయంలో ఏపిఎం కుర్చీ రోజు ఖాళీగానే దర్శనమిస్తూ మహిళా సంఘాల సభ్యుల్లో తీవ్ర అసంతృప్తికి కారణ మవుతోంది. సమయానికి కార్యాలయానికి రాకపోవడం వల్ల కీలకమైన మహిళా సమైక్య కార్యక్రమాలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. వివిధ గ్రామాల నుంచి కార్యాలయానికి వచ్చే మహిళలు అధికారిని కలవ లేక నిరాశతో తిరిగి వెళ్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పథకాల సమాచారం, ఆమోదాలు, మార్గదర్శకాలు లేకపోవడంతో సమైక్య కార్యకలాపాలు అస్తవ్యస్తమవుతు న్నాయి.బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యం చూపితే మహిళల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని సభ్యులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఏపిఎం విధుల్లో నిర్లక్ష్యంపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రైవేట్ కళాశాలలు వద్దు ప్రభుత్వ కళాశాల ముద్దు





**తూప్రాన్, జనవరి 6 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోజు తూప్రాన్ ప్రభుత్వ కళాశాల లెక్చరర్స్ ప్రమీల రాణి మంజుల పూజ ఇస్లాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి వార్షిక పరీక్షలు పూర్తయిన తర్వాత ఇంటర్ కళాశాలలో జైన్ అయ్యే వారికి ప్రభుత్వ కళాశాల ముద్దు ప్రైవేట్ కళాశాల వద్దనే అవగాహన సదస్సును నిర్వహించి ప్రభుత్వా కళాశాలలో లెక్చరర్స్ లుగా పనిచేసే వారు చదువు కొని అనుభవమున్న వాళ్లము ఉంటామని అనుభవంతో విద్యాబోధనలు బోధిస్తామని ఈ రకంగా వారు చెప్పుకొచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఇస్లాంపూర్ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి పాఠశాల హెడ్మాస్టర్ సత్యం స్కూల్ టీచర్స్ తిరుపతి రెడ్డి మన్నె స్వామి జవాన్ల రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.. ఇస్లాంపూర్ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్స్ బుక్సను తన సొంత ఖర్చులతో అందజేస్తానని తెలిపారు.



## ప్రజల వారధిగా నిలుస్తున్న సిరి దినపత్రిక

- **మాజీ సర్పంచ్, ఎంపీటీసీ దంపతులు**

**మనోహరాబాద్, జనవరి 6 (సిరి న్యూస్) :** నూతనంగా వస్తున్న సిరి దినపత్రిక అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడుతున్న సిరి డిజిటల్ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని కాళ్ళకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ నత్తి లావణ్య దంపతులు తెలిపారు. మంగళవారం తన నవాసంలో 2026 సంవత్సరం సిరి డిజిటల్ దినపత్రిక క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరి దినపత్రిక ప్రజల్లోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ ప్రస్తుతం పత్రికలో వస్తున్న వార్తల ద్వారా ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని వారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులతో పాటు ప్రజలకు నిరంతరం ప్రభుత్వ పథకాలు అందేలా సిరి దినపత్రిక ప్రజల పక్షాన ఉండాలని వారు కోరారు.

# కొల్చారం మండలం కాంగ్రెస్ నూతన అధ్యక్షులు ఎవరు?

- **నూతన సారథి వస్తేనే కాంగ్రెస్‌కి స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు**
- **అనుభవంతో పాటు ఆర్థిక స్తోమతకూడా ఉండాలి**
- **మండలంపై మంచిపట్టు కలిగి ఉన్నయువ నేతకు అవకాశం కల్పించాలి**
- **ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ 11 కాంగ్రెస్ 5 బీజేపీ 2**
- **మిగతా నాలుగు స్థానాలు ఏకగ్రీవం మండల ఫలితాలపై జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ అగ్రహం**







**కొల్చారం, జనవరి 6 (సిరి న్యూస్) :** నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎక్కువ సర్పంచ్ స్థానాలు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలవడం కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులు రెండవ స్థానంలో ఉండడం బిజెపి కూడా మూడవ స్థానంలో ఉండడంతో ఇటీవల జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు ఎవరిని ఎప్పుడు ఎలా మారుస్తారు అని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు కొల్చారం మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీలు ఉండగా నాలుగు స్థానాలు ఏకగ్రీవం కాగా ఎన్నికలు జరిగిన స్థానాలలో భారతీయ రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులు 11 మంది గెలవగా కాంగ్రెస్ పార్టీ బలవలసిన అభ్యర్థులు ఐదుగురు గెలుపొందారు భారతీయ జనతా పార్టీ కూడా రెండు స్థానాలు గెలవడంతో అధికార కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినప్పటికీ ఎక్కువ స్థానాలు ఎందుకు గెలవలేకపోయామని నియోజకవర్గం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆందోళన చెందుతుంది దీనికి తోడు కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ సతి మని భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి పై ఓడిపోవడం ఆందోళన రెట్టింపు అయిపోయింది కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు ఎవరు వస్తారు పార్టీని ఎవరు ముందుకు తీసుకెళ్తారు అన్న ఆశ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి అధ్యక్ష పదవి రేసులో అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గజిని వెంకట్ గౌడ్ తో పాటు మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన దేవన్న గారి ఏకగ్రీవంగా ఎన్నికైన శేఖర్ పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ ముగ్గురికి కూడా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉండాలని ఆశ పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన గజిని వెంకట్ గౌడ్ యువ నేత కావడంతో ఇంతకుముందు ఒకసారి భార్య సునీత సర్పంచిగా పనిచేసిన అనుభవం తనకు తోచినంత సహాయం ఎప్పుడూ చేస్తూనే పోతున్నారు గజిని వెంకట్ గౌడ్ అప్పాజీపల్లి చౌరస్తా పోతంశెట్టిపల్లి తదితర గ్రామాలలో తనకు పదవి లేనప్పుడు కూడా ప్రతి పేద కుటుంబాలకు అంతక్రియలో దైవ కార్యాలయాలకు ఆర్థిక సాయం అందజేస్తూ ఉన్నారు దీనికి తోడు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లు దాదాపు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నిర్వహించి గెలిచిన జట్టులకు నగదు పాటు షీల్డ్ మెమొంటోల్లు అందజేసిన ఘనత ఆయనదే కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులుగా రెండుసార్లు పనిచేసిన అన్ని గ్రామాలపై మంచి పట్టు ఉన్న నేత రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో అధ్యక్షులు మారుతే ఈ ముగ్గురిలో ఒకరికి అవకాశం ఇచ్చే అవకాశం ఉన్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీలో చర్చ కొనసాగుతుంది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మేజిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అధ్యక్షులు రెడ్డిపల్లి అంజన్న రజిని వెంకట్ గౌడ్ కు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు చర్చ కొనసాగుతుంది ఏదేమైనా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన తర్వాతే నూతన అధ్యక్ష పదవికి డిసైడ్ చేసే అవకాశాలు ఉన్నాయి విశ్లేషకులు మాత్రం కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు పార్టీ చేసిన పనులను ప్రజల్లోకి తీసుకుపోవడంలో విఫలం అయ్యారని అదే పార్టీకి చెందిన కార్యకర్తలు సైతం ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విధి విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే నేతను ఎన్నుకోవాలని చర్చలు కొనసాగుతున్నాయి గతంలో మండల కాంగ్రెస్ పార్టీ గట్టిగా పనిచేయకపోవడం వల్లే రెండవ స్థానంలో నిలబడిపోయారు మండల పార్టీ అధ్యక్షులు స్థానికంగా ఉండకపోవడం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండే వ్యక్తికి ఉండే విధంగా చూడాలని ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు ప్రజలు కోరుకుంటున్నారు కొనసాగుతున్నాయి కొత్త అధ్యక్షుడు ఎవరు అవుతారు వేచి చూడాలి మరి.

# మెదక్ అభివృద్ధే ఎమ్మెల్యే విజన్



- ఎమ్మెల్యే విజ్ఞప్తి కి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన
- మున్సిపాలిటీకి రూ 84.24 కోట్ల రిలీజ్ చేసిన సీఎం
- రెండు మూడు రోజుల్లో జీవో రిలీజ్
- గత పాలకులు అభివృద్ధి పేరిట కాగితాలే ఇచ్చారు
- మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషిచేస్తున్నారు
- మెదక్‌ను ఏడ్యూకేషన్ హాబ్‌గా తీర్చిదిద్దుతాం
- సీఎం రేవంత్, ఎమ్మెల్యే రోహిత్ రావులకు కృతజ్ఞతలు
- స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు

**మెదక్ ప్రతినిధి, జనవరి 6 (సిరి న్యూస్) :** మెదక్ నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విజన్ అని,ఎమ్మెల్యే కృషి తో మెదక్ పట్టణాన్ని సుందరనందన వనంగా తీర్చిదిద్దుతామని మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తెలిపారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మెదక్ అభివృద్ధి కి నిధులు కోరరాని, సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రూ 84.24కోట్లు రిలీజ్ చేశారని, రెండు మూడు రోజుల్లో జీవో వస్తుందని త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు గత సర్కార్ అప్పులు చేసినప్పటికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలిపారు. మెదక్ ను సుందర నందన వనంగా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే సంకల్పమన్నారు. మెదక్ అభివృద్ధి విషయంలో లో ఏలాంటి రాజీలేదన్నారు.. గత పాలకులు పిట్లం చెరువు ను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఎక్కడిపనులు అక్కడే ఆపేసి వెళ్లిపోయారని విమర్శించారు.పట్టణంలో కల్వర్టులు నిర్మించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమాయ్యారన్నారు.అభివృద్ధి పేరిట గత సర్కార్ కాగితాలు మాత్రమే రిలీజ్ చేసిందని, తాము మాటల్లో కాదు చేతల్లో పనులు చేసి చూపిస్తున్నామన్నారు.సీఎం మంజూరు చేసిన రూ 84.24 కోట్లు తోప్రతి వార్డులో రూ 2 కోట్ల తో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా అప్పగించినప్పటికి సీఎం రేవంత్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు.గత పదేండ్ల లో పాలించిన పాలకులు మెదక్ అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మెదక్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కి పెద్ద మొత్తంలో నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే సఫలికృతులయ్యారని కొనియాడారు. కొత్తగా మెదక్ లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మిస్తామన్నారు. మెదక్ పట్టణానికి ఎన్ని నిదులైన ఇవ్వడానికి సీఎం సిద్ధంగా ఉన్నారని,ఎమ్మెల్యే నిధుల కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.మెదక్ లో రెండు కేబుల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యాపార రంగాన్ని ఎంకరేజ్ చేస్తున్నామని, తద్వారా మెదక్ లో షాపింగ్ మాల్స్ వెలుస్తున్నాయన్నారు. మెదక్ ను ఏడ్యూకేషన్ హాబ్ గా తీర్చిదిద్దెందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయాంటే ఎమ్మెల్యే కృషి ఉందన్నారు.ఇంకా ఎన్నో షాపింగ్ మాల్స్ వచ్చేందుకు రెడీగా ఉన్నాయన్నారు. రూ 33కోట్లతో చర్చిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రూ 50 కోట్లతో పట్టణంలోని ఆయా వార్డుల్లో పనులు జరుగుతున్నాయన్నారు. ఏడుపాయాల్లో ను అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారుమున్సిపల్ ఏర్పాటు నుంచి ఇంత పెద్ద నిధులు రావడం మొదటి సారి అని తెలిపారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతా రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి ఆంజనేయులు, ముత్యం గౌడ్,బొజ్జ పవన్ తాహేర్ ఆలీ, గాడి రమేష్, దయా సాగర్, నితీష్, ఉమర్,దేవులా, ప్రవీణ్, నాగరాజు,అమిర్, బాలరాజ్ యాదవ్, స్వరూప, చింతల శ్రీను, ముజాంబిల్, మైసన్ తదితరులు ఉన్నారు.

# మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం

- నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినా,వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు
- సురక్షితమైన మైదానాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలి
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు



**మెదక్, జనవరి 6 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా సీసీఎస్ పోలీసుల, స్థానిక పోలీస్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు, ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కారణాల దృష్ట్యానే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ వివరించారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే వారు తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్-100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.





# ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పద్మక్కకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ
- అంబరాన్నంటిన సంబరాలు

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** జనహృదయనేత, పేదల పెన్నిధి, అనునిత్యం ప్రజాసేవ కోసం పరితపించే నాయకురాలు, ఆపదలో నేనున్నానంటు అండగా నిలిచే గొప్ప నాయకురాలు, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,తెలంగాణ తొలి మాజీ డిప్యూటీ స్పీకర్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి 57 వ జన్మదిన వేడుకలు హైదరాబాద్ వారి నివాసం కొంపల్లిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. కొంపల్లిలోని వారి నివాసంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు నాయకుల ఆధ్వర్యంలో పద్మ దేవేందర్ రెడ్డి చేత కేక్ కట్ చేయించారు, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె.జితేందర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుట్టి. విజయలక్ష్మి యాదగిరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాదే. చంద్రం,పట్టణ నాయకులతో కలసి గజమాలతో ఘనంగా సన్మానించి కేక చేయించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు కలసి కేక్ ను ఒకరికొకరు తినిపించుకొని స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. పద్మదేవేందర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఎల్లప్పుడూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు కేకులు కట్ చేసి పద్మ దేవేందర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు జయరాజ్, కిషోర్,ఆర్కే శ్రీనివాస్, మాయ. మల్లేశం,జెల్ల గాయత్రి, సోహెల్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబెర్ అహ్మద్, కండెల. సాయిలు నాయకులు ప్రభు రెడ్డి, ఏనుగుల. రాజు,శంకర్,నగేష్, మధు, రుక్మాచారి, ఫాజిల్,గోపాల్, సంతోష్, శ్రీనివాస్ గౌడ్,శ్రీను నాయక్ స్వామి నాయక్,మోహన్ నాయక్, ఎంబిపూర్ మహేష్, రంజిత్, కిరణ్,చంద్ పాషా భువన్ తదితరులు పాల్గొన్నారు.





# తహసీల్ కార్యాలయంలో సీతయ్య

- నేనే రాజు నేనే మంత్రిగా వ్యవహారం
- ధర్బార్‌ను తలపిస్తున్న కార్యాలయం
- కిందిస్థాయి ఉద్యోగులకు వేధింపులు

**ఝరాసంగం, జనవరి 6 (సిరి న్యూస్):** తహసీల్దార్ కార్యాలయానికి నిత్యం రిజిస్ట్రేషన్‌లు,భూమి సమస్యలు, వివిధ సర్టిఫికెట్ల నిమిత్తం ఆర్జీలు పట్టుకుని ప్రజలు వస్తుంటారు. కార్యాలయంలో ఉన్న అధికారులు ప్రజల ఆర్జీలు పరిశీలించి వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి అందరికి ఆదర్శంగా ఉండాలి. కాని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఇందుకు విరుద్ధం. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ నేను సీతయ్యను నేను చెప్పిందే అందరు వినాలి అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు ఎవరైనా ప్రశ్నిస్తే ఈ కార్యాలయానికి నేనే రాజు నేనే మంత్రిని ఎవరు చెప్పినా వినను అందరు నేను చెప్పిందే వినాలి అంటున్నాడు. రైతులు, మహిళలు, విద్యార్థులు, భూముల క్రయవిక్రయదారులు చెప్పులు విడిచి లోపలికి వెళ్లాలన్న తహసిల్దార్ ఆదేశాలు ప్రజల ఆత్మగౌరవాన్ని కాళ్లతో తొక్కుతున్నట్లుగా మారాయి. ప్రభుత్వ కార్యాలయం భక్తి మందిరమా లేక ప్రజా సమస్యల పరిష్కారానికా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. తహసీల్దార్ తన కార్యాలయాన్ని వ్యక్తిగత దర్బార్‌లా మార్చుకుని "నేనింతే...నేను చెప్పిందే వేదం" అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు




వెల్లువెత్తుతున్నాయి. ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన వారు చెప్పులను బయట వదిలి తన వద్దకు రావాలన్న ఎమ్మార్వో అహంకారానికి పరాకాష్ఠగా నిలుస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. గత 2024 జూలై 31న తహసిల్దార్ గా పనిచేసిన సంజీవరావు పదవీ విరమణ అనంతరం, జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో డీఏవో బాధ్యతలు నిర్వహిస్తున్న ముత్యాల తిరుమలరావు తహసి ల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే కార్యాలయ నిబంధనలను తన ఇష్టానుసారంగా మార్చి, రైతులు మాత్రమే కాదు మహిళలు, విద్యార్థులు, ఇతర అధికారులు కూడా బయటే చెప్పులు వదలాలన్న ఆదేశాలు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారాన్ని పలుమార్లు రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాఖాపరమైన చర్యలు కనిపించకపోవడం పై అధికారుల పై మరింత అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ మాధురి,ఆర్డీఓ దేవుజాలకు రైతులు నేరుగా ఫిర్యాదు చేశారు. ఎల్గోయి గ్రామంలో రైతులు బహిరంగంగానే దరిద్రపు ఎమ్మార్వోను తొలగించండి అని ముక్తకంఠంతో అధి



కారులకు విజ్ఞప్తి చేశారు. అయినా ఉన్నతాధికారులలో చలనం లేక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. కింది స్థాయి అధికారులకు నిత్యం విధులకు హాజరౌతున్నా ఆప్‌సెంట్ వేయడం చీటికి మాటికి మెమోలు జారీ చేస్తూ వేధిస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. వారు ఈ సీతయ్య ఎప్పుడు ఏమిచేస్తాడోనని ఎవరికి చెప్పుకోలేక లోలోపల బాధపడుతున్నారు. కార్యాల యం చుట్టూ గతంలో హరితహారంలో నాటిన పచ్చని చెట్లు కార్యాలయానికి వచ్చిన ప్రజలుకు నీడగా ఉండేవి. వాటినన్నింటిని నరికివేయడంతో ప్రస్తుతం కార్యాలయం ఆవరణలో చెట్ల నీడ లేకుండా పోయింది. రిజిస్ట్రేషన్ల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. సమయ పాలన లేకుండా రాత్రుల్లో సైతం రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్యాంక్‌లో లోన్ ఉంటే రిజిస్ట్రేషన్ చేయకూడదనన్న ప్రభుత్వ నిబంధనలు ఏమి లేకున్నా వాటిని బూచిగా చూయించి అమ్యామ్యాలు తీసుకుని బాహటంగా నే రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నాడని పలు వురు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా పై అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండండం విడ్డూరం.



## ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఆరు రోజులపాటు కరెంటు కోతలు

**మనోహరాబాద్, జనవరి 6 (సిరి న్యూస్) :** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్ పారిశ్రామిక వాడలలు, గ్రామాలలో నేటి నుండి ఈ నెల 12 వరకు ఆరు రోజులపాటు కరెంటు కోతలు ఉంటాయని తూప్రాన్ ఏ డి శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ ఆనంద్ లు తెలిపారు. సబ్ స్టేషన్ టవర్ ల నిర్మాణం ఉన్నందున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు కోతలు ఉంటాయని తెలిపారు . విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి హరీష్ రావు

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు.హరీష్ రావు ను మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి. మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసి పద్మదేవేందర్ రెడ్డికి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ కూడా పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట పలువురు బిఆర్‌ఎస్ నేతలు ఉన్నారు.

# చెక్ పవర్ లేక ఆగిన సఫాయిల జీతాలు

- రెండు నెలలుగా అందని వేతనాలు

**హత్నూర, జనవరి 6 (సిరిన్యూస్) :** సమాజానికి సురక్షితమైన పారిశుధ్య వ్యవస్థను అందించడం కోసం అను నిత్యం దుర్గంధంతో కుస్తీ చేస్తూ తమ ఆరోగ్యాన్ని సైతం పనంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న పంచాయతీ పారిశుధ్య(మల్టీ పర్పస్) కార్మికుల పరిస్తితి అత్యంత దయనీయంగా తయారైంది. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదు అన్న చందంగా మారింది వారి దుస్థితి. వేతనాలు సరిగా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల నెలా రావాల్సిన వేతనాలు రెండు మూడు నెలలకోసారి రావడంతో కుటుంబ పోషణ భారమై అనేక అవస్థలు పడుతున్నారు.కాగా మూడు రోజుల క్రితం నవంబర్ మాసానికి సంబంధించిన నిధులను ప్రభుత్వం విడుదల చేయగా ఎప్పటిలా అవి పంచాయతీ



ఖాతాల్లో జమయ్యాయి. వేతనాల కోసం ఎదురుచూస్తున్న కార్మికులకు జీతాలు పడ్డాయనే కబురు తెలియగానే ఎంతో సంబరపడ్డారు. కాని వారి సంతోషం ఎంతో సేపు నిలవ లేదు.జీతాలు ఇవ్వండని పంచాయతీ కార్యదర్శులను అడుగగా సర్పంచికి చెక్ పవర్ లేకుండా మేమేమీ చేయలేమని వేతనాలు ఇవ్వడం కుదరంటూ చల్లగా సమాధానం చెప్పడంతో నిరాశతో వెనుదిరిగారు.ఒక నెల జీతమన్నా వస్తే ఆ డబ్బుతో కుటుంబం పోషణతో పాటు ముఖ్యమైన అవసరాలు తీర్చుకునే అవకాశం లేకుండా పోయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నూతన సర్పంచుల చెక్ పవర్ పారిశుధ్య కార్మికుల జీతాలకు చెక్ పెట్టింది అని చెప్పవచ్చు.

## కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** తెలంగాణ తొలి సీఎం బిఆర్‌ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లిలో మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పద్మ దేవేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.



# తొలి మున్సిపాలిటీ ఎన్నికలు ప్రతిష్టాత్మకమే!




- గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధమవుతున్న పార్టీలు
- అభివృద్ధి సంక్షేమ పథకాలే ఏజెండాగా కాంగ్రెస్ ప్రణాళికలు: కాంగ్రెస్
- గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతాం : బీఆర్ఎస్

**(సిరి న్యూస్, గుమ్మడిదల) :** తొలిసారిగా గుమ్మడిదల మున్సిపాలిటీ ఏర్పడడంతో ఎన్నికలకు సిద్ధమవుతుంది. గతంలో గుమ్మడిదల, బొంతపల్లి, వీరన్నగూడెం, దోమడుగు, అన్నారం గ్రామపంచాయతీ పాలనలో ఉన్న ఐదు గ్రామాలు ప్రస్తుతం గుమ్మడిదల మున్సిపాలిటీగా ఏర్పడిన విషయం విధితమే. మున్సిపాలిటీగా ఏర్పాటు జరిగి సంవత్సర కాలం వస్తున్న సందర్భంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ కు సిద్ధమవుతున్న సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి తొలి ఎన్నికలు కావడంతో అన్ని రాజకీయ పార్టీలు గెలుపు సాధించేందుకు ప్రతిష్టాత్మకంగా సిద్ధమవుతున్నారు. మున్సిపాలిటీలో విభజన ప్రక్రియ పూర్తి కావడంతో పాటు 22 మున్సిపాలిటీ వార్డులను ఏర్పాటు చేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో మున్సిపల్ ఎన్నికలపై నాయకులలో పార్టీ శ్రేణులు స్థానికులలో రాజకీయ చర్చలు ప్రారంభమయ్యాయి.

### ప్రధాన పార్టీలు పోటీకి సిద్ధం :

గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలో సిద్ధమవుతున్నాయి. ఎవరికి వారే రిజర్వేషన్ ప్రక్రియ ఏ విధంగా అనుకూలిస్తుందో ఆ విధంగా వారికి సంబంధించిన కార్యకర్తలను పోటీలోకి దించేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యంగా 22 మున్సిపల్ వార్డులలో రిజర్వేషన్ ప్రక్రియ ఆధారంగా గెలుపు బాటలో ఉండే నాయకులను రంగంలోకి దించాలని ఆలోచిస్తున్నారు. గతంలో ఈ ఐదు గ్రామాలు గ్రామ పంచాయతీలుగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తమను గెలిపిస్తాయని ధీమాతో పోటీ చేసే నాయకులు భీమా వ్యక్తం చేసుకుంటున్నారు.




### మున్సిపల్ చైర్మన్ పదవి పై ప్రధాన పార్టీల కన్ను

తొలిసారిగా గుమ్మడిదల మున్సిపాలిటీ ఏర్పడడంతో చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు వివిధ పార్టీల నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 22 వార్డులతో మున్సిపాలిటీ గా మారిన విషయం తెలియడంతో మున్సిపల్ చైర్మన్ పదవి ఏ రిజర్వేషన్ అనుకూలిస్తుందోనని ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలంగానే పోటీకి ఎవరు ఉంటారనే విషయాన్ని చర్చించుకుంటున్నారు. మున్సిపల్ చైర్మన్ పదవి ఓసి రిజర్వేషన్ అయినట్లయితే పోటీదారులు అధిక సంఖ్యలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బి ఆర్ ఎస్ పార్టీలో మాత్రం చైర్మన్ పదవి ఓసి రిజర్వేషన్ అయినట్లయితే ప్రస్తుత పార్టీ పగ్గాలను ముందుకు నడుపుతున్న వ్యక్తి చైర్మన్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ లో మాత్రం ఎవరు చైర్మన్ అన్న విషయాన్ని బయటకు ప్రచారం మాత్రం జరగడం లేదు.

# ఆకాశానంటుతున్న చికెన్ ధరలు

## వరుస పండుగలతో పెరిగిన డిమాండ్

**గుమ్మడిదల, జనవరి 6 (సిరి న్యూస్) :** ఈ మధ్యకాలంలో వరుసగా పండుగలు రావడంతో చికెన్ ధర పరుగులు పెడుతుంది. ప్రస్తుతం చికెన్ ధర 300 దాటి సామాన్యుడి చేతికి చిక్కకుండా పోతుంది. మాంసాహార ప్రియులకు మార్కెట్ లో చికెన్ ధరలు షాక్ ఇస్తున్నాయి. ఈ నెల రోజుల వ్యవధిలో అమాంతంగా చికెన్ ధరలు పెరుగుతూ పోతున్నాయి. గత నెలలో చికెన్ ధర 200 రూపాయలు ఉండే చికెన్ ప్రస్తుతం 320 కు చేరింది. గత నెలలో క్రిస్టమస్ పండుగ రావడంతో పాటు సంవత్సరం చివరి దినమైన డిసెంబర్ 31 పురస్కరించుకోవడం, జనవరి ఒకటి ప్రారంభాన్ని పురస్కరించుకొని పండుగ రూపంలో చేసుకోవడం మూలాన ధరలు అమాంతం పెరిగిపోయాయి. ప్రస్తుతం వస్తున్న సంక్రాంతి పండుగ ప్రభావము అని చెప్పవచ్చు. అదే కాకుండా ప్రస్తుతం వాతావరణం భారీ స్థాయిలో చల్లబడిపోవడం మూలాన కూడా చాలామంది చికెన్ వంటకాలు చేసుకుంటున్నారని చెప్పవచ్చు. మూడు నుండి ఐదు మంది మిత్రులు కలిశారంటే చికెన్ తీసుకోవడం వండుకోవడం లేదా వండించుకోవడం ఇలాంటివి కూడా జరగడం మూలాన చికెన్ ధరలు అమాంతం పెరిగిపోతున్నాయని కూడా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో కోళ్లు లేకపోవడం ఇతర ప్రాంతాల నుంచి తీసుకొని రావడంతో ధరల విపరీతంగా పెరుగుతున్నాయని చెప్పవచ్చు. కోడి గుడ్డు ధర ప్రస్తుతం ఎనిమిది రూపాయలు. చికెన్ ధర అమాంతంగా పెరుగుతుంది అదే బాటలో కోడి గుడ్డు ధర కూడా పెరుగుతుంది.



# పేరు మార్చడం దుర్మార్గమైన చర్య

- బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీని అవమానిస్తుంది
- రాజకీయ దురుద్దేశంతో పేరు మార్పు
- ఉపాధి హామీతో పేద ప్రజలలో వెలుగు నింపింది



**నర్సాపూర్, జనవరి 6 (సిరి న్యూస్) :** బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాని నిరసిస్తూ మంగళవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి పేరు మాత్రమే కాదు,దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానం అని మండిపడ్డారు. ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పని దినాలలో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును బలహీన చేస్తున్నారు బిజెపి ప్రభుత్వం రాజకీయ దుర్దేశంతో గాంధీ కుటుంబం పై అక్కసుతో మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గమైన చర్య అన్నారు.. యూపీఏ ప్రభుత్వం హయాంలో 21 డిసెంబర్ 2004 నాడు అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్,యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు జీవనాధారం కలిగిందని జీవన స్థితిగతులు మారాయని అన్నారు మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా,నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్,లలిత నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, శివం పేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపిటిసి అశోక్, సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# పేద విద్యార్థుల సంక్షేమానికి వివిధ ఉద్యోగ సంఘాల చేయూత

- జిల్లా అటవీ శాఖ, ఎస్‌జీటీయూ సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ బ్లాంకెట్స్ అందజేత





**మెదక్, జనవరి 6 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచన మేరకు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో, ఎఫ్ఆర్వోలు,మెదక్ మనోజ్ కుమార్, తూఫ్రాన్ అంబర్ సింగ్, విద్యాసాగర్,శంకర్, వికాస్ ఎఫ్ఆర్ఓ లతో కలిసి డిఎఫ్ఓ జోజి 15 బ్లాంకెట్స్ అందించారు. తదుపరి SGTU మెదక్ జిల్లా ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు 130 బ్లాంకెట్ లను మన SGTU సభ్యుల సహకారంతో జిల్లా కలెక్టర్ గారికి కలిసి అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, జిల్లా అధ్యక్షుడు జింక అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, వివిధ మండలాల బాధ్యులు ఉపేందర్, గాంధీ, సురేష్, పరశురామ్, వెంకటేష్, రాములు, మొదలైన వారు పాల్గొన్నారు..

# శ్రీ జగదాంబ సేవాలాల్ కరుణాకటాక్షాలతో ప్రజలంతా బాగుండాలి

- ఆలయంలో ప్రత్యేక పూజలు
- హాజరైన మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్





**కౌడపల్లి, జనవరి 6 (సిరి న్యూస్) :** శ్రీ జగదాంబ సేవాలాల్ మహారాజు కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మెదక్ జిల్లా సర్పంచుల పురం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు మంగళవారం మండల కౌడిపల్లి పంచాయతీ పరిధి బతుకమ్మ తండా లో జగదాంబ సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి పాడ్య నాయక్ తీర్థప్రసాలను అందజేశారు. సేవాలాల్ మహారాజ్ కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కృష్ణగౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ వార్డు సభ్యులు రమేష్ నాయక్, మురళి నాయక్, లక్ష్మీ శరత్ కుమార్, దేవేందర్, జిల్లా ఆర్యవైశ్య సంఘు కార్యవర్గ సభ్యుడు కౌడ శ్రీనివాస్ గుప్తా, నాయకులు రాగుల భూమయ్య పటేల్ , రమేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, నాండ్ల వెంకటేష్ గుప్తా, అశోక్ నాయి, శివ గురు స్వామి పొన్నం మనోహర్ గౌడ్ స్వాముల బృందం, తండా నాయకులు జగన్ నాయక్, డాక్య నాయక్ ,రాజ్యా నాయక్, రమేష్ నాయక్, లాల్య నాయక్, జయరాం నాయక్ ,ధనరాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శివ్వంపేట మండల సర్పంచ్‌ల ఫోరం

# నూతన కార్యవర్గం ఎన్నిక



**శివ్వంపేట, జనవరి 6 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎద్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ కల్లూరి హనుమంత రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తాటి పవన్ గుప్తా ఎన్నికయ్యారు. మంగళవారం చండి గ్రామ శివారులోని జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఏనుగు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. సుజాత కృష్ణారెడ్డి, ఎల్. తేజస్విని రాజేందర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గైని బైటి ప్రవీణ్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, సీనియర్ నాయకులు యాద గౌడ్ పాల్గొన్నారు.



# ఎంపీ రఘునందన్ రావు కార్యకర్తల మీటింగ్



**తూప్రాన్, జనవరి 6 (సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తూప్రాన్ లో మంగళ వారం రోజు ఆయన మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే బ్రిడ్జ్ నిర్మించలేదు తాను ఎంపీ అయిన తర్వాత సాంక్షన్ చేయించి భూమి పూజ చేసి పనులు ప్రారంభించామని గజ్వేల్ నుండి సంగారెడ్డి జాతీయ రహదారి కూడా విస్తరించబడుతుందని దానికి కార్యాచరణ రూపొందిస్తున్నారని నర్సాపూర్ లో ఫోర్ లైన్ రోడ్డు డివైడర్ తీసుకొస్తున్నామని భారత ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల నుంచి వచ్చే ప్రతి పనిని అదేవిధంగా తూప్రాన్ లో పోస్ట్ ఆఫీస్ కు స్థలం ఉంది పోస్ట్ ఆఫీస్ కట్టాలని మీ ఓట్ల ద్వారా గెలిచిన నేనే సాంక్షన్ కోసం దరఖాస్తు భారత ప్రభుత్వానికి ఇచ్చాను తూప్రాన్ మండలం వెంకటయ్య పల్లి గ్రామంలో కూడా పోస్ట్ ఆఫీస్ ను ప్రారంభించాం రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్ లో తూప్రాన్ మున్సిపల్ లో ఉన్నటువంటి 16 వార్డులలో పోటీలో అభ్యర్థులు నిల్పోవాలని కార్యకర్తలకు సూచనలు ఇచ్చిన ఎంపీ రఘునందన్ రావు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సోజి రామ్మోహన్ గౌడ్ జానకిరామ్ గౌడ్ గడ్డం రవి దుర్గరాజు యాదవ్ మహేష్ గౌడ్ సురేష్ గౌడ్ నరసింహారెడ్డి నత్తి మల్లేష్ సంఖ్య యాదగిరి జోడు నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన 40 కుటుంబాలు

**నర్సాపూర్, జనవరి 6 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పథకాలకు,కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆకర్షితులై 15వ వార్డులో 40 కుటుంబాలు, తుకారాం తండా నాయకులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో మున్సిపాలిటీలలో అభివృద్ధి జరగలేదని కేవలం నాయకుల జేబులు నింపుకున్నారు ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పే పార్టీ కాదని కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుంది అన్నారు. 10 ఏళ్ల పాలనలో ఒక్క. రేషన్ కార్డు ఇవ్వలేదు ఒక్కరికి అయిన సన్న బియ్యం అన్నం పెట్టకుండా ఉన్న బి ఆర్ ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని




ప్రజా పాలన ప్రభుత్వం తర్వాత విద్య ,వైద్యంకు పెద్ద పీట వేశారు. ప్రజా ప్రభు త్వంలో పేదలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తుందని పేదల సంక్షేమ కోసం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తు అభివృద్ధి పథంలో ముందుకు పోతుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం,pacs చైర్మెన్ రాజు యాదవ్, ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత గంగాధర్,రెడ్డిపల్లి సర్పంచ్ అశోక్ గౌడ్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్,రామాగౌడ్, శ్రీనివాస్, దాడిగా నరేష్,రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు..



# మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా తాటి పవన్ గుప్తా



**శివంపేట జనవరి 6 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఉప సర్పంచ్ల ఫోరం మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా గంగాయపల్లి ఉప సర్పంచ్ తాటి పవన్ గుప్త మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైనారు. అనంతరం తాటి పవన్ గుప్తను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరిహరికృష్ణ, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంఈఓ విటల్



**చిలిపిచేడ్, జనవరి 6 (సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలంలో మంగళవారం సోమక్క పేట తాండ ఎంపీపీఎస్ పాఠశాలలో ఎంఈఓ పి,విటల్ భోజన పరిసరాలను పరిశీలించి, ఆయన మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులకు పౌష్టికరమైన భోజనం అందించాలని కోరారు. MEO విట్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాబాటలో విద్యుత్ సమస్యలు విన్న ఏడీ రమణారెడ్డి

**చిలిపిచేడ్, జనవరి 6 (సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలంలోని అజ్జమరి గ్రామంలో మంగళవారం నాడు ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పర్యటిస్తూ విద్యుత్ సమస్యలను పరిశీలించిన ఏడి రమణారెడ్డి ఆయన మాట్లాడుతూ గ్రామంలో సింగల్ ఫేస్ 25 కే.వి రెండు ట్రాన్స్ఫార్మర్లు 15 విద్యుత్ స్తంభాలు వీటితో పాటు విద్యుత్



సమస్యలు ఎటువంటి ఉన్న అతి త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామంలో ప్రధానంగా గ్రామానికి ఇరువైపులా ఉన్న 11 కె.వి నీ అతి త్వరలోనే ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని దీనికి సంబంధించిన గ్రామ ప్రజలు కూడా సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యశోద బిక్షపతి, ఏఈ రాకేష్, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పరశురాంరెడ్డి, సబ్ ఇంజనీర్ సల్మాన్ ఖాన్, లైన్మెన్ గణేష్ గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# పట్టు వదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే జీఎంఆర్



- ఫలించిన ఎమ్మెల్యే జీఎంఆర్ కృషి
- మరికొద్ది రోజుల్లో పటాన్ చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు
- కార్యాలయం ఏర్పాటుకు హైకోర్టులో లైన్ క్లియర్..
- ప్రభుత్వానికి ఆదేశాలు జారీ
- ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సంగారెడ్డిలోనే
- పటాన్ చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- అమీన్‌పూర్, రామచంద్రాపురం, పటాన్ చెరు రెవెన్యూ మండలాల రిజిస్ట్రేషన్లు పటాన్ చెరులోనే

**(పటాన్ చెరు, సిరి న్యూస్) :** రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాయి. పటాన్ చెరు పట్టణ కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు హైకోర్టులో న్యాయపరమైన చిక్కులు తొలగి పోయాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు రిజిస్ట్రేషన్ స్టాంప్స్ ఇన్స్పెక్టర్ జనరల్ కు ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించగా, 2023 లో ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 30 జారీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సైతం పటాన్ చెరు లో ఏర్పాటు చేయాలని జీవోలో పేర్కొన్నారు. ఈ అంశంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పలువురు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు జీవో నెంబర్ 30 అమలు పైన హైకోర్టు స్టే విధించింది. దీంతో పటాన్ చెరు లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు బ్రేక్ పడింది. స్టే ఎత్తి వేయాలని కోరుతూ పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగిన ప్రయత్నాలకు ఎట్టకేలకు ఫలితం లభించింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోనే డిఆర్ఓ కార్యాలయం కొనసాగించడం తో పాటు, పటాన్ చెరు కేంద్రంగా పటాన్ చెరు రిజిస్ట్రార్ సబ్ కార్యాలయం సేవలు ప్రారంభించేందుకు తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని హైకోర్టుకు తెలిపారు. దీంతో పటాన్ చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవల ప్రారంభానికి అడ్డంకులు తొలగిపోయాయి. అతి త్వరలో కార్యాలయం ప్రారంభం న్యాయపరమైన చిక్కులు తొలగి పోవడంతో అతి త్వరలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించ బోతున్నట్లు ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. తాత్కాలికంగా పటాన్ చెరు డివిజన్ పరిధి లోని పాత ఎమ్మార్వో కార్యాలయం కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. శాశ్వత భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాలు కేటాయించామని గతం లోనే ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue (Registration.II) Department – Re-organisation of Sub District of Sangareddy and creation of Sub District of Patancheru in Medak Registration District-Orders Issued.

REVENUE (REGISTRATION-II) DEPARTMENT

G.O.Ms.No.176 — Date: 31-12-2025.

Read the following:-

1. G.O.Ms.No.30, Revenue (Regn.II) Department, dated: 25.03.2023.
2. Orders of the Hon'ble High Court in W.P No.9095 of 2023, dt: 06.10.2025.
3. From the Commissioner & Inspector General of Registration & Stamps Hyderabad Lr. No. G3/5205-1/2016, Dated: 16.10.2025.

*****

ORDER:

In the references 1st read above, orders were issued for re-organisation of Sub District (Sub- Registrar Office) of Sangareddy, and to create a new Sub District (Sub Registrar Office) to amalgamate the said office with the Registrar Office, Medak at Patancheru and to change the Head Quarters of Registrar Office, Medak from Sangareddy to Patancheru, subject to the condition that the staff will be adjusted, on redeployment basis.

2. In the reference 3rd read above, the Commissioner & Inspector General of Registration & Stamps, Hyderabad informed that, certain requests have been made by the public representatives for shifting the SRO Patancheru from Sangareddy to Patancheru without resorting to shifting of Office of the District Registrar, Medak from Sangareddy to Patancheru. Further, the District Collector Sangareddy requested to retain the District Registrar Office Medak at Sangareddy as it as existing at Sangareddy headquarters and new Sub-Register Office may be created at Patancheru to cater the Mandals of Patancheru, Amenpur and Ramachandrapuram. The Hon'ble High Court in the reference 2nd read above, have permitted the Government to issue a fresh G.O to the extent of not shifting the District Registrar office from Sangareddy to patancheru and be retained at Sangareddy and to annul G.O.Ms No.30, Revenue (Regn.II) Department Dt: 25.03.2023.

3. In the circumstances reported by the Commissioner and Inspector General of Registration & Stamps, Telangana, Hyderabad and in pursuance of the orders of the Hon'ble High Court, Government, hereby order for reorganisation of Sub Registrar Office (SRO) of Sangareddy to create new Sub-District (SRO) at Patancheru, subject to the condition that, the staff will be adjusted on redeployment basis, duly annulling the earlier orders issued vide the reference 1st read above.

4. Accordingly, the following notifications will be published in an Extraordinary issue of Telangana Gazette dt:-31-12-2025.

NOTIFICATION-I

In exercise of the powers conferred under sections 5 read with Section 7 (1) of the Registration Act, 1908 (Act 16 of 1908) and in partial modification of the earlier notifications issued in this behalf, Government of Telangana hereby reorganize the Sub-District (Sub Registrar office) of Sangareddy and create new Sub-District (Sub Registrar Office) at Patancheru as following. The jurisdiction of the Sub-Districts so reorganized/created at Column No. (4) is mentioned in Column No. (5). These orders shall come into effect on and from 01.01.2026.

Contd...2

::2::

| Sl No | Name of the Registration District | Name of the Revenue District | Name of the Sub District | Jurisdiction of Sub-District (Villages/Mandals) |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Medak Head Quarters at Sangareddy | Sangareddy | 1.Sangareddy | All villages of Sangareddy Mandal. |
| | | | | All villages of Kandi Mandal |
| | | | | All villages of Gummadidal Mandal |
| | | | | All villages of Jinnaram Mandal |
| | | | 2. Patancheru | All villages of Patancheru Mandal |
| | | | | All villages of Ameenpur Mandal |
| | | | | All villages of Ramachandrapuram Mandal |

5. The Commissioner and Inspector General of Registration & Stamps, Telangana, Hyderabad shall take necessary further action in the matter, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

RAJEEVGANDHI HANUMANTHU
SPECIAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Printing, Stationery and Stores Purchase (Printing Wing), Telangana, Hyderabad (He is requested to publish the notification and furnish 25 copies to the Commissioner & Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad and (25) copies to the Government.
The Commissioner and Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad.
The District Collector, Sangareddy, Medak & Siddipet.
Copy to:
The P.S.to Hon'ble Minister (Revenue).
The P.S.to Spl. Secretary to Government.(R&S).
Sf/Scs.

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER

# పేట మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరవేయాలి



**సదాశివపేట, జనవరి 6 (సిరి న్యూస్) :** భారతీయ జనతా పార్టీ సదాశివపేట పట్టణ శాఖ కార్యాలయంలో రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్ గురించి కార్యచరణ చేయడం జరిగింది. స్థానిక వార్డుల వారిగా ఎన్నికల్లో నిలబడే వారి పేర్లను సేకరించడం జరిగింది. ప్రతి వార్డు లో బలమైన నాయకుడిని నిలపెట్టి గెలిపించాలని, అలాగే మునిసిపల్ ఆఫీస్ పై జెండా ఎగురవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, మెదక్ పార్లమెంటు కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీశైలం యాదవ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు శ్రీశైలం, కావాలి అనిత, ఉపాధ్యక్షులు కూచిని సతీష్, మాజి కౌన్సిలర్ పురాన్ సింగ్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శివలింగం, సంగమేశ్వర్, జగదీశ్వర్, సాంబశివ, అశోక్ స్వామి, కృష్ణ గౌడ్, ధారా రాజేష్, విక్రం రెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల కొరడ



**అమీన్ పూర్, జనవరి 6 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మండలం తహసిల్దార్ వెంకటేశం ఆదేశాల మేరకు కిష్టారెడ్డిపేట గ్రామంలోని ప్రభుత్వ సర్వే నంబర్ 164 లో నిర్మాణ దశలో ఉన్న ఒక ఇంటి నిర్మాణాన్ని, రెండు బేస్మెంట్లను, మరియు నర్రెగూడెం గ్రామంలోని 1112 సర్వే నెంబర్ లో నిర్మిస్తున్న ఒక బేస్మెట్ ను కూల్చివేసిన రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవిన్యూ శాఖ కట్టుబడి ఉందని, అవసరమైన అన్ని చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతూ తమ దృష్టికి వచ్చిన ప్రతి అక్రమ నిర్మాణాలన్ని ఎప్పటికప్పుడు కూల్చి వేస్తున్నామని, అక్రమ చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తున్నామని, దళారులను నమ్మి అమాయక ప్రజలు తక్కువ రేటుకు వస్తుందని ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను క్రయవిక్రయాలు జరుపవద్దని తహసిల్దార్ వెంకటేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ సంగీత, సర్వేయర్ సిద్ధులు, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి అనంతరం అందుబాటులోకి నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు

- శాశ్వత భవన నిర్మాణం కోసం ప్రతిపాదనలు
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్



**పటాన్ చెరు, జనవరి 6 (సిరి న్యూస్) :** సంక్రాంతి పర్వదినం అనంతరం పటాన్ చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయనున్న పాత తహసిల్దార్ కార్యాలయాన్ని ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మి తో కలసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. శాశ్వత భవనం నిర్మించే వరకు తాత్కాలికంగా ఈ భవనంలోనే కార్యాలయం కొనసాగుతుందని ఆయన తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు సమకూరుస్తున్నామని తెలిపారు. శాశ్వత భవనం ఏర్పాటు కోసం అతి త్వరలో భూ కేటాయింపులు జరగనున్నాయని తెలిపారు. స్థల పరిశీలనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఐదు ఎకరాల సువిశాల విస్తీర్ణంలో శాశ్వత భవనం నిర్మిస్తామని తెలిపారు. జనవరి 20వ తేదీ లోపు కార్యాలయం సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సబ్ రిజిస్ట్రార్ సురేందర్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురు గంగాధర జన్మదినోత్సవం





**సదాశివపేట, జనవరి 6 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని తంగేడుపల్లి గ్రామ శివారులో కొలువైన శ్రీ శ్రీ శ్రీ గురు గంగాధర ఆశ్రమం, శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం నందు శ్రీ శ్రీ శివయోగి శివచర్య స్వామి ఆధ్వర్యంలో 2026 జనవరి 8 న శ్రీ శ్రీ గురు గంగాధర మహా స్వామి యొక్క జన్మదినోత్సవ కార్యక్రమం తో పాటు పూజ్య శ్రీ శ్రీ గురు గంగాధర స్వామి భవ్య మందిర నిర్మాణంలో భాగంగా మందిర ముఖ ద్వారం ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుంది. కావున సాద్భక్తులు, భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజ శ్రీ అప్ప గారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని, అనంతరం వీరశైవ సభ్యులు ,గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ 108 శివయోగి శివచార్య మహాస్వామి తెలిపారు.

# మాట ఇచ్చిండు.. బోర్ వేయించిండు



- మాట ప్రకారం గెలిపించిన వార్డు ప్రజలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వార్డు సభ్యులు
- తొలిగిన మంచినీటి సమస్య

**గుమ్మడిదల, జనవరి 6 (సిరి న్యూస్)**: గ్రామ పంచాయతీ ఎన్నికలలో తనను గెలిపిస్తే మంచినీటి సమస్య లేకుండా బోర్ వేయిస్తానని ఇచ్చిన హామీని ఓ వార్డు మెంబర్ నిలబెట్టుకున్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో రెండవ వార్డులో ఎల్లబోయిన భవాని ప్రేమ్ దాస్ ను గెలిపిస్తే ఇందిరమ్మ విగ్రహం వద్ద బోరు వేసి మంచినీటి సమస్యను తొలగిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు అ వార్డు ప్రజలు అతనిని గెలిపించడంతో ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బోరు వేయించడం జరిగింది. ప్రారంభమైన కొద్ది సమయంలోనే నీరు పడడంతో ఆ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. దీనితో కాస్త మంచినీటి సమస్యకు తొలిగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ కానుకుంట గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు తలారి ప్రవీణ్ కుమార్ ముందుకు వచ్చి బోర్ పుంపు సెట్ ఇవ్వడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇప్ప పెంటరెడ్డి, ఉప సర్పంచ్ మహమ్మద్ పాషా, కానుకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అంజద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ గణేష్, ప్రస్తుత వార్డు సభ్యులు కుమ్మరి పెంటేష్, ఎల్లబోయిన నాగరాజు, ఎర్రోళ్ల శంకర్, పోతారాజు నవీన్, తూడుం ప్రేమ్ మాజీ ఉపసర్పంచ్ గోపి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలకంటి రమేష్, కిరణ్ కుమ్మరి బాలరాజ్, ఎల్లబోయిన పరమేష్, కుమ్మరి శ్రీనివాస్, కుమ్మరి సదానందం, కుమ్మరి ప్రభాకర్, తలారి ప్రభాకర్, కంకర మహేష్, కుమ్మరి అనిల్,ఎల్లబోయిన రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ అ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# జీఎస్టీ అధికారుల తనిఖీలు



**హత్నూర, జనవరి 6 (సిరి న్యూస్)**:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం సాయంత్రం జీఎస్టీ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని పలు వ్యాపార సంస్థలు, దుకాణాలను సందర్శించిన అధికారులు వ్యాపార లావాదేవీలను నిశితంగా పరిశీలించారు. ఈసందర్భంగా బిల్లులు, కొనుగోలు-అమ్మకాల రికార్డులు, జీఎస్టీ నమోదు పత్రాలు, పన్నుల చెల్లింపుల వివరాలను అధికారులు తనిఖీ చేశారు. కొన్ని దుకాణాల్లో లావాదేవీల్లో వ్యత్యాసాలు ఉన్నాయా అనే అంశంపై స్పష్టత కోసం సంబంధిత వ్యాపారులను ప్రశ్నించినట్లు సమాచారం. ప్రభుత్వానికి రావాల్సిన పన్ను ఆదాయం దారి మళ్లకుండా ఉండేందుకు, నిబంధనల ప్రకారం జీఎస్టీ అమలు జరుగుతోందా లేదా అన్నదానిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అకస్మాత్తుగా జరిగిన ఈ తనిఖీలతో గ్రామంలోని వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జీఎస్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పారదర్శకంగా లావాదేవీలు నిర్వహించాలని అధికారులు వ్యాపారులకు సూచించారు.

# పేద విద్యార్థులకు 200 బ్లాంకెట్స్ అందజేత



- విద్యార్థుల సంక్షేమం కోసం
- శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సేవా దృక్పథం అభినందనీయం
- మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలానీ సేవలను కొనియాడిన కలెక్టర్

**మెదక్, జనవరి 6 (సిరిన్యూస్)**: పేద విద్యార్థుల సంక్షేమం కోసం చలి నుండి రక్షణగా విద్యార్థులకు ఉపయోగపడే 200 బ్లాంకెట్స్ అందించడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్క్స (ఫ్యాక్టరీ చిన్నాశివనూర్ గ్రామం, చేగుంట మండలం, మెదక్ జిల్లా వారి సేవలను కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిఎం ఇండస్ట్రీ జి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలాని, బ్లాంకెట్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి వారికి ఉపయోగపడే చలి రక్షణగా బ్లాంకెట్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు వచ్చి బ్లాంకెట్స్ అందించినట్లయితే వెంటనే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు,వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ జిఎం లక్ష్మీనారాయణ, మేనేజర్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను ప్రోత్సాహిస్తున్న ఎస్‌బీఐ

**పటాన్ చెరు, జనవరి 6 (సిరి న్యూస్)**: రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను ప్రోత్సహిస్తూ వాటినీ బలోపేతం చేసేందుకు ఎస్బిఐ సంస్థ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సిఎస్ఆర్ ఫండ్ నుండి అంగన్వాడీలకు ఉపయోగపడే వస్తువులను పటాన్ చెరులోని ఆల్విన్ కాలనీ, చైతన్య నగర్ కాలనీలకు సంబంధించిన అంగన్వాడీలకు వారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఇక్రిశాట్ బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ రబ్బాని, మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ ఛైర్మన్ లక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడీల ఆధునీకరణ పిల్లల వ్యక్తిత్వ వికాసం కోసం తమ వంతు సహాయం ఎస్బిఐ పాన్ ఇండియా తరపున చేస్తున్నామని చెప్పు కొచ్చారు. పిల్లలు మానసికంగా శారీరకంగా ఎదిగేందుకు అవసరమయ్యే సదుపాయాల సదుపాయాలను కల్పిస్తున్నందుకు ఆనందంగా ఉందని వారు వ్యక్తం చేశారు. సిఎస్ఆర్ ఫండ్ ఇలా వినియోగించడం చాలా ఆనంద దాయకమని తెలిపారు. అంగన్వాడి నిర్వాహకులు, పిల్లల తల్లిదండ్రులు ఇలాంటి సేవలను కొనియాడుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# పద్మా దేవేందర్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు



**మనోహరాబాద్, జనవరి 6 (సిరి న్యూస్)**: మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం మనోహరాబాద్ మండల టిఆర్ఎస్ నాయకులు కొంపల్లి లోని ఆమె నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు ఇమాంపురం శేఖర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పురం మహేష్ ముదిరాజ్, మాజీ సర్పంచులు పూల అర్జున్, నాగభూషణం, మాజీ ఉపసర్పంచ్ లు రేణు కుమార్, వెంకటేష్ యాదవ్, కాళ్లకల్ వార్డు సభ్యులు రాజశేఖర్ రెడ్డి, నాయకులు రాహుల్ రెడ్డి, నందకిషోర్, బిక్షపతి, క్రాంతి వీర్, మురళి, అనూష్ కుమారులు పద్మ దేవేందర్ రెడ్డి కి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రంగంపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయలి



**కొల్చారం, (సిరి న్యూస్)**: కొల్చారం మండల పరిధిలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన రంగంపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి రంగంపేట సహకార సంఘం చైర్మన్ అరిగే రమేష్ కుమార్ భారతీయ రాష్ట్ర సమితి కొల్చారం మండలం యువత అధ్యక్షులు సంతోష్ రావు మంగళవారం నాడు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు రంగంపేట నుండి 20 కిలోమీటర్ల వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేనందువల్ల తమ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ఉన్న విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని రంగంపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేస్తామని ఆమె అన్నట్లు

# మండల ఉప సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షునిగా సింగి రాంరెడ్డి



**మనోహరాబాద్, జనవరి 6 (సిరిన్యూస్)**: మనోహరాబాద్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ముప్పిరెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ సింగి రామ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మండలంలోని పలువురు సర్పంచులు పాల్గొని రాంరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మండల ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులుగా రంగయ్యపల్లి గ్రామ ఉప సర్పంచ్ భాను యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న ఉప సర్పంచ్ల సమస్యల కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కొండపాక సర్పంచ్‌లకు హరీష్ రావు దిశానిర్దేశం



- ప్రజలు నమ్మకంతో మిమ్ములను గెలిపించారు- వారికి సేవ చేసి మంచి పేరు తెచ్చుకోండి

**గజ్వేల్ జనవరి 06(సిరి న్యూస్)** కొండపాక మండలం లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులుగా గెలిచిన తొమ్మిది మంది సర్పంచులకు మరియు ఉపసర్పంచులకు,గ్రామ అధ్యక్షులు వార్డు సభ్యులకు మాజీ మంత్రి హరీష్‌రావు బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి తో కలిసి సిద్దిపేటలో శాలువాల తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ మీపై నమ్మకంతో మిమ్ములను సర్పంచులుగా గెలిపించారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాసేవలో ముందుండి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. పార్టీ నుండి సర్పంచులుగా గెలిచిన వారికి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని, పోటీ చేసి ఓడిపోయిన వారికి కూడా భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.రానున్న రెండు సంవత్సరాలలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కెసిఆర్ గారే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అప్పుడు గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు కాసపురం సంజీవరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ర్యాగళ్ల దుర్గయ్య, సీనియర్ నాయకులు అనంతుల ప్రశాంత్, జిర్ర రాజు, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ గాలి బాలయ్య, దర్గా సర్పంచ్ తేలు సుజాత అశోక్, రాంపల్లి సర్పంచ్ బొమ్మ మల్లయ్య, సిరిసినగండ్ల సర్పంచ్ ముత్యాల యాదవ్వ ఎల్లం, దమ్మక పల్లి సర్పంచ్ లగిశెట్టి జ్యోతి బాలస్వామి, రవీంద్ర నగర్ సర్పంచ్ కోడెల కవిత రవి మరియు ఉపసర్పంచులు బర్ల సంతోష్, రాసుల రంజిత్, ఆత్కూరి మాధవి సుధాకర్, దబ్బేట రాజు, భరత్ పటేల్, కోడెల కిరణ్, అమ్ముల పరిశరాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు నీల వెంకటేష్, ఎలుక రాజిరెడ్డి, కురాటి రమేష్, సింగాటం రాములు, కోడెల మల్లేశం, అందే యాదగిరి, గీరాయిపల్లి నరసింహారెడ్డి, చిట్టి నరసింహారెడ్డి, సుధాకర్ యాదవ్, ప్రభాకర్, రాజు, మల్లేశం, చిక్కుడు భాను, నవీన్ చందు, ఆరే రాజు, చుక్క రవీందర్, తిరుపతిరావు, సన్నాల రవీందర్, సన్వాల ఆనందం, లక్ష్మారెడ్డి, తోపాటు తదితరులు పాల్గొన్నారు



# ఉప సర్పంచ్ కు మిత్ర బృందం సన్మానం



**సదాశివపేట, జనవరి 6 (సిరి న్యూస్):** రేజింతల్ ఉప సర్పంచ్ కు సన్మానం నిర్వహించిన మిత్రబృందం సదాశివపేట మండలంలోని రేజింతల్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉప సర్పంచ్ గా విజయం సాధించిన ముక్క గళ్ళ అశోక్ కు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు శ్రావణ్ కుమార్, చత్రపతి యువసేన నాయకులు నర్సింలు, సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ పాల్గొని విజయవంతం చేశారు. భవిష్యత్తులో అనేక ఉన్నతమైన పదవులను స్వీకరించాలని, మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది.

# జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ లేక రోగుల ఇబ్బందులు



**అందోల్, జనవరి 6 (సిరి న్యూస్):** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జోగిపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ లేక రోగులు గంటల తరబడి లైన్లో నిలబడ్డారు. 12 గంటలు దాటిందంటే ఈ ఆసుపత్రిలో డాక్టర్స్ ఉండరు అని రోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్స్ లేరా అని సిస్టర్స్ అడిగితే వాళ్లు టీ తాగడానికి వెళ్లారు ఇప్పుడు రారు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రి యజమాన్యం పైన జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకొని ప్రజలు కోరుకుంటున్నారు.





# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయండి



**అమీన్ పూర్, జనవరి 6 (సిరిన్యూస్) :** పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం కిష్టారెడ్డిపేట కేంద్రంగ నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాత అమీన్ పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల అఖిల పక్ష బృంద సభ్యులు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళ వారం సాయంత్రం డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమీన్ పూర్ పేరుతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, జానకంపేట, దాయర, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, వడకపల్లి గ్రామాలతో కలిసి మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. అనంతరం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఈ గ్రామాలను విలీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమీన్ పూర్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం చేయడంతో పాటు బీరంగూడ, అమీన్ పూర్ కేంద్రాలుగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విభజనలో అమీన్ పూర్ మండల గ్రామాలకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. 8 గ్రామాల పరిధిలో 60 వేలకు పైగా జనాభాతో పాటు సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ పార్క్ తో కలిపి సుమారు 40 వేలకు పైగ ఓటర్లు ఉన్నారని, వారి పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం కిష్టారెడ్డిపేట కేంద్రంగ నూతన డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అందుకు సానుకూలంగ స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి నూతన డివిజన్ ఏర్పాటుకు తన సంపూర్ణ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఈర్లరాజు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచులు కృష్ణ, నాయకులు శ్రీకాంత్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.